తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
6 డిసెంబర్ 2025

# పరికిచెరువు కబ్జాలపై కవిత ఆగ్రహం



## సూరారం నుంచి జగద్గిరిగుట్ట వరకు పర్యటన


- 62 ఎకరాల చెరువు 16 ఎకరాలకే పరిమితం
- ఫిర్యాదులు ఫైల్స్‌లోనే... అధికారుల నిర్లక్ష్యం
- హైడ్రాపై ఒత్తిడి... వెంటనే చర్యలు తీసుకోండి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (జనం సాక్షి) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించారు. సూరారం, గాజులరామారం, మహదేవపురం, జగద్గిరిగుట్ట ( ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మమేకమై ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురంలో భూ కబ్జాదారుల ఆటకట్టుకు గురైన పరికి చెరువును సందర్శించి పరిస్థితిని రంగంలోకి దిగి పరిశీలించారు. దాదాపు 62 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును కబ్జాదారులు కేవలం 16 ఎకరాలకు కుదించేశారని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు వందల సంఖ్యలో ఫిర్యాదులు చేసినా అధికార యంత్రాంగం స్పందించకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మాణంలో ఉన్న భవనాలకు ఎలా అనుమతులు జారీ అయ్యాయనే అనుమానం వ్యక్తం చేశారు. ఎఫ్‌టీఎల్ బౌండరీకి వేసిన స్టోన్స్‌ను సైతం పీకివేసి, దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. చెరువు పరిరక్షణకు తెలంగాణ జాగృతి పూర్తి స్థాయిలో పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు

# మరింత సేవలు అందిస్తా

- గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తా
- అప్రూది ఖుర్దు గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి



మోమిన్ పేట డిసెంబర్ 05 ( జనం సాక్షి) : అప్రూది ఖుర్దు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తానని అప్రూది ఖుర్దు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం అప్రూది ఖుర్దు నూతన ఏకగ్రీవ సర్పంచ్ పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచినీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తానని, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందుతానని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామస్తులందరూ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి కొత్త పేట ఆనంద్ కుమార్

**దోమ డిసెంబర్ 05 జనం సాక్షి :** సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్ ప్రజలను కోరారు. శుక్రవారం దోమ మండలం మోత్కూర్ గ్రామం లో సర్పంచ్ అభ్యర్థిగా కొత్తపేట ఆనంద్ నామినేషన్ వేశారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలియజేశారు. వారి కుటుంబం గత 20 సంవత్సరాలుగా రాజకీయాలలో క్రియాశీలంగా ఉండి గ్రామ ప్రజలకు తోడ్పాటు నందించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బిఎస్ఆర్ విస్తృత పర్యటన

**తాండూరు డిసెంబర్ 5(జనంసాక్షి) :** తాండూర్ నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి విజయం కోసం బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (బిఎస్ఆర్) విస్తృత పర్యటన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన అభ్యర్థికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూస్తూ బిఎస్ఆర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, అభ్యర్థి గూర్చి వివరించి, అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబాటు ఉందని ప్రజలకు నమ్మకం కల్పించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని బిఎస్ఆర్ ప్రజలను కోరారు.

## అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు డిసెంబర్ 5(జనంసాక్షి) :** ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండు ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తాండూర్ పట్టణం అయ్యప్ప స్వామి ఆలయంలో పట్నం మహేందర్ రెడ్డి పడిపూజ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థపసాదాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత విలభిస్తుంది అని తెలిపారు భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలని పేర్కొన్నారు. ఈ. కార్యక్రమంలో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్, ప్రముఖ వ్యాపారవేత్త కల్వ సుధాకర్, విష్ణు పటేల్ గురుస్వామి, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కతలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బండల ఇల్లు దగ్ధం

- పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- ప్రభుత్వం కొత్త ఇల్లును మంజూరు చేయాలి



మోమిన్ పేట డిసెంబర్ 5 (జనం సాక్షి) : మోమినిపేట్ మండల పరిధిలో ఎన్కతల గ్రామంలో హరిజనవాడ స్కూల్ దగ్గరలో శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది ఇంటిలో ఉండే గృహప్రకరణాలు, బీరువాలో ఉన్న దుస్తులు, మూడు తులాల బంగారం ఫర్నిచర్ కాలి బూడిద అయ్యింది బాధితులు తెలిపిన కథనం ప్రకారం జంగిలి సుశీల లక్ష్మయ్య దంపతులు ఆరోగ్యం బాగా లేనందున ఓ ధవాఖాన కు వెళ్లారు. ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యులేట్ తో బండల ఇల్లు కాలిపోయింది, తినే బండారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి గ్రామస్తులు గమనించి నీటితో మంటలను ఆర్పేశారు. జంగిలి లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తుల కోరుతున్నారు.

# పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి

- గ్రామస్తులందరికీ ఉపయోగ పడే విధంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు
- మైనారిటీల స్మశాన వాటికకు ప్రహరీ గోడ ఏర్పాటు
- మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి
- అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్



**మోమిన్ పేట డిసెంబర్ 05( జనం సాక్షి)** గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి చేస్తానని అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నన్ను సర్పంచ్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్ల ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి గల్లీకి వీధి దీపాలు ఉండే విధంగా చూస్తానని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేందుకు కృషి చేస్తానని, నూతన రేషన్ కార్డులను ఇప్పిస్తానని, అర్హులకు నూతన పెన్షన్లు ఇప్పిస్తానని అన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మిస్తానని, పాఠశాలలో మౌలిక వస్తువులను కల్పిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న యువకులు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామస్తులందరికీ ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా వివరించారు. మైనారిటీల స్మశాన వాటికకు ప్రహరీ గోడను నిర్మిస్తానని, స్మశాన వాటికలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామం మధ్యలో ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభాలను తొలగించి వాటిని గ్రామం వెలుపల నుండి ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూస్తానని అన్నారు.

# దేవనూరు గ్రామంలో సర్పంచ్‌కు త్రిముక పోటీ

- సర్పంచ్ బరిలో ముగ్గురు మహిళలు విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం.



తాండూరు డిసెంబర్ 5(జనంసాక్షి) నియోజకవర్గంలో ని యాలాల మండలం దేవనూరు గ్రామంలో త్రిముక పోటీ నేలకోంది. గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు సర్పంచ్ బరిలో నిలవడం విశేషం. దేవనూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా జనరల్ రావడంతో ముగ్గురు మహిళలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మహిళలు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. దేవనూరు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా రేణుఖాదేవి కిషన్ రావు దేశమఖ్ సర్పంచి బరిలో ఉన్నారు అదేవిధంగా మరో మహిళా పద్మమ్మ,అదేవిధంగా మరో మహిళా మోహిని బేగం సర్పంచ్ బరిలో నిలిచారు. అయితే ఈసారి గ్రామ ప్రజలు ఎవరికి పట్టం కడతారో వారం రోజుల పాటు వేచి చూద్దాం.బుధవారం నామినేషన్ డ్రా కావడంతో మగ్గురు మహిళలు తగ్గేది లేదంటూ బరిలో నిలిచారు.గ్రామంలో ప్రచారం జోరుదేవనూరు గ్రామంలో ప్రచారం జోరందుకుంది ఆయా వార్డులలో వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజలు తమ సర్పంచ్ అభ్యర్థికి ఆదరించాలని ప్రచారం కొనసాగిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులతో గ్రామంలో ఓటర్ల దగ్గరికి వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# ప్రచారం ఉధృతం చేసిన జంగం ఉమారాణి



**తాండూరు డిసెంబర్ 5(జనంసాక్షి)** నియోజక వర్గంలోని యాలాల మండలం ముద్దాయిపేట్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జంగం ఉమారాణి ప్రచారాన్ని ఉధృతం చేశారు. శుక్రవారం గ్రామంలోని ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. జంగం ఉమారాణి చేపట్టిన ప్రచారానికి అడుగడుగున ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని జంగం ఉమారాణి ఓటర్లను అభ్యర్థించారు.బీఆర్ఎస్ అభ్యర్థి జంగం ఉమారాణి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఆమె వెంట నడిచి ప్రచారంలో జోరు పెంచారు.గ్రామ సర్పంచ్ గా జంగం ఉమారాణి ని గెలిపిస్తామని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### భూగర్భ డ్రైనేజి సమస్య ను వెంటనే పరిష్కరించాలని : కార్పొరేటర్ పన్నాల

నాచారం (జనంసాక్షి): మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజి సమస్యలను జలమండలి అధికారులతో, జీఎచ్ఎంసి అధికారులతో, స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. మురుగు నీటి వ్యవస్థ, వరద నీటి సమస్య వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్య పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కార్పొరేటర్.ఈ కార్యక్రమంలో జీఎచ్ఎంసి కాప్రా సర్కిల్ ఈఈ నాగేందర్, డిఈఈ రూపా, ఏఈ శ్రవంతి, జలమండలి డి జి ఎం సతీష్, స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, నాగరం బాబు, చిగుళ్ల శ్రీనివాస్, నాగేందర్, దయాకర్ రెడ్డి, నాగరం శేఖర్, బాసిత్, రామంజి, శ్రీనివాస్, మహేష్, నరేష్, రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం నామినేషన్ దాఖలు

యాచారం, డిసెంబర్ 5(జనం సాక్షి) నంది వనపర్తి బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోరటి వెంకటేశం. బిఆర్ఎస్ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి నామినేషన్ దాఖలు చేశారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, నందిశ్వరాలయం లో పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరి కాయ కొట్టి ర్యాలీ గా బాజా, భజంత్రిలతో కదిలి నామినేషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెలగమల రవీ

యాచారం, డిసెంబర్ 5,(జనం సాక్షి) కాంగ్రెస్ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివేలి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని, నందీశ్వరాలయం లో పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి ర్యాలీ గా డప్పు సప్పులతో,బాజా, భజంత్రిలతో హంగు హార్బటలతో కదిలిశుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి**

**చిన్న గోల్కొంద గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ పటేల్**



**మోమిన్ పేట డిసెంబర్ 05( జనం సాక్షి) :** చిన్న గోల్కొంద గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చిన్న గోల్కొంద రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ పటేల్ అన్నారు. శుక్రవారం చిన్న కోల్కొంద గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ విశాల సంగమేశ్వర్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలు త్రాగేందుకు మంచి నీటి సౌకర్యం కల్పిస్తానని అన్నారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామంలో అరువులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తామని, అర్హులకు నూతన రేషన్ కార్డులను అందిస్తామని, పెన్షన్లను ఇప్పిస్తామని అన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు మరింత సేవలు అందిస్తా

**చీమల దరి గ్రామ సర్పంచ్ ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి**



**మోమిన్ పేట డిసెంబర్ 05( జనం సాక్షి)** చీమలదరి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తానని చీమల దరి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం చీమల దరి నూతన సర్పంచి ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందుతానని ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామస్తులందరూ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.

## జిహెచ్ఎంసిలో గ్రామాలు కలపడం పేద ప్రజలకు తీవ్ర అన్యాయం

**నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి**



**కాప్రా, డిసెంబర్ 5 (జనం సాక్షి ):** కీసర మండల పరిధిలోని గ్రామాలనుజిహెచ్ఎంసి లో కలపడం పట్ల అభివృద్ధి లో వెనుకబడుతాయనినాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాగారంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కీసర మండలంలో అభివృద్ధికి వెనుకబడిన అంకిరెడ్డిపల్లి నర్సంపల్లి , తిమ్మాయిపల్లి ,యాద్గార్ పల్లి ,బోగారం తదితర గ్రామాలు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నాయని అలాంటి గ్రామాలను జిహెచ్ఎంసి లో విలినం చేయడం సమంజసం కాదన్నారు.మున్సిపాలిటీలు కార్పొరేషన్ జి హెచ్ హెమ్ సి లో విలీనం చేయడం వలన సామాన్య పేద ప్రజలకు పెను భారం మోయాల్సి వస్తుందన్నారు.జనాభా కు అనుగుణంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన తాండూరు పట్టణం..**



**తాండూరు డిసెంబర్ 5(జనంసాక్షి):** పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి తాండూరులోని ఆయన నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.అత్యంత శాస్త్రోక్తంగా, నియమ నిష్ఠలతో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకు వందలాదిగా అయ్యప్ప స్వాములు, భక్తులు తరలిరాగా.. స్వామి భజనలు, సంకీర్తనలు పలుకుతూ అక్కడి వాతావరణం కనులపండుగగా మారింది.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూఅయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాండూరు ప్రజలు సుభిక్షంగా ఉండాలని.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో శుభం చేకూరాలి, శాంతి–సౌభాగ్యాలు వెల్లివిరియవాలి" అంటూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాయకుడిలా కాకుండా సేవకుడిగా పని చేస్తా


## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా
## చింతకుంట పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అల్లు శ్రీధర్ రెడ్డి

**కేశంపేట, డిసెంబర్ 5 (జనంసాక్షి) :** చింతకుంట పల్లి గ్రామ సర్పంచ్ గా తనను గ్రామ ప్రజలు గెలిపిస్తే నాయకుడిగా కాకుండా ప్రజాసేవకుడిగా నిరంతరం పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో దిగిన సర్పంచ్ అభ్యర్థి అల్లు శ్రీధర్ రెడ్డి అన్నారు. గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి శ్రీధర్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. తనతోపాటు తమ ప్యానల్ 7 మంది వార్డు సభ్యులను గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు ఎస్సీ కాలనీ కాలనీలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. ప్రతి ఏడాది తన సొంత డబ్బులు ఐదు లక్షల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతానన్నారు. గ్రామానికి రెవెన్యూ నక్ష లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిస్తానన్నారు. ముదిరాజుల చెరువు రిజిస్ట్రేషన్ సమస్యను తన సొంత ఖర్చుతో పరిష్కార మార్గాన్ని



చూపిస్తానన్నారు. తానే సొంతంగా ఒక వ్యక్తిని గ్రామ వాలంటీర్ గా నియమించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తానన్నారు. వేముల నర్వ నుండి చింతకుంటపల్లి మీదుగా కొండారెడ్డిపల్లి రోడ్డు వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తానని శ్రీధర్ రెడ్డి అన్నారు.

## శివ సాయి నగర్ అధ్యక్షుడిగా ఎంపల్లి పద్మారెడ్డి నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక




**కాప్రా, డిసెంబర్ 5 (జనం సాక్షి) :** చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎంపల్లి పద్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 3వ తేదీ బుధవారం నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై శుక్రవారం రోజుతో ముగిసింది. చివరి రోజైన శుక్రవారం వరకు దిగువ పేర్కొన బడిన వారు కాకుండా ఇతరులు ఎవరు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వారు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొండగళ్ల అశోక్ ఉపాధ్యక్షులుగా కాసుల సురేష్ గౌడ్, బత్తుల రాజిరెడ్డి, కోశాధికారిగా సరికొండ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ పూర్తిస్థాయి సంక్షేమ సంఘం కమిటీని ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముందు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంక్షేమ సంఘం భవనంలో కాలనీవాసులతో పాటుగా వాసవి శివ నగర్, నాగార్జున నగర్, ఇందిరానగర్, మధుర నగర్, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ తదితర కాలనీల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



## ఆల్వాల్‌లో సీసీ కెమెరాలను పరిశీలించిన సీఐ ప్రశాంత్


**అల్వాల్, డిసెంబర్ 5 (జనంసాక్షి):** నేరాల నియంత్రణ, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల ప్రాధాన్యం ఎంతైనా ఉందని అల్వాల్ సీఐ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సీఐ పరిశీలించారు. భద్రతా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.



# కాప్రా మండల ఎమ్మార్వో ఆదేశాలు భేఖాతర్

**పనులు ఆపాలన్న ఆదేశాలను తుంగలో తొక్కిన భవన నిర్మాణదారులు** యదేచ్ఛగా రాత్రిపూట పనులు చక్కబెడుతున్న వైనం

**కాప్రా డిసెంబర్ 5 (జనం సాక్షి ) :** కాప్రా మండల పరిధిలోని రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారి గణేష్ టెంపుల్ దగ్గరలో నాలాకు ఆనుకుని అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదులు వెల్లువెత్తడంతో స్పందించిన కాప్రా మండల ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ రెవెన్యూ అధికారులతో సందర్శించి ఇది ముమ్మాటికీ అక్రమ నిర్మాణమని తేల్చి పనులు ఆపాలని నిర్మాణదారుడిని హెచ్చరించారు. ఎమ్మార్వో ఆదేశాలను బేకరీ చేస్తూ భవన నిర్మాణదారుడు , గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట, ఉదయం పూట పనులు కానిస్తున్న వైనం, వెంటనే అక్రమ నిర్మాణదారుడిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, సోషల్ వర్కర్లు, స్థానికులు రెవెన్యూ, మున్సిపల్, హైడ్రా అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**కొడంగల్, డిసెంబర్ 05 (జనంసాక్షి):** కొడంగల్ నియోజవర్గం దౌల్తాబాద్ మండలంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడ వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు.



## టీటీడీ చైర్మన్ బీవీఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బీవీఆర్ నాయుడును మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ శుక్రవారం నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని వజ్రేష్ యాదవ్ కోరారు, ఆలయ విస్తరణ, సదుపాయాల మెరుగుదల, దేవాలయ పౌర సేవలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారం కోసం టీటీడీతో చర్చించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా చైర్మన్ బీవీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు వజ్రేష్ పేర్కొన్నారు. ఈ భేటీలో మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షుడు రామారావు, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కీసర మాజీ మండల్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మాజీ మండల్ అధ్యక్షుడు రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీర్‌పేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
### అమీర్‌పేట్ సర్పంచ్ అభ్యర్థి అనిత యాదయ్య

**మహేశ్వరం, డిసెంబర్ 5(జనంసాక్షి) :** అమీర్ పేట్ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆవుల అనిత యాదయ్య అన్నారు. శుక్రవారం అమీర్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఆవుల అనిత యాదయ్య మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.



## ఓయూలో ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి జయంతి ఉత్సవాలు

**ఓయూ డిసెంబర్ 05 ( జనం సాక్షి):** ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి దూరవిద్య కేంద్రం, భారతదేశంలో దూరవిద్య పితామహుడిగా విశ్వవ్యాప్తంగా కీర్తి పొందిన ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి 96వ జయంతిని ఘనంగా నిర్వహించింది. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ ఎన్. సి. భట్టాచార్యులు ఆధ్వర్యంలో, సంయుక్త డైరెక్టర్ సోమేశ్వర్ పోల, సహాయ డైరెక్టర్ లోకేందర్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ నివేదిత, దూరవిద్య కేంద్ర సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

